بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 16.02.2024 (Telugu)**

# ఉహద్ యుద్ధ సంఘటనల ఆధారంగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర కోణము మరియు వారి స.అ.స. పట్ల అభిమానం గురించి విశ్వాసభరిత ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 16.02.2024 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ ۙ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. ఉహద్ యుద్ధ సంఘటనల ఆధారంగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర కోణము మరియు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గౌరవనీయ అనుచరుల ఆదారాభిమానాల ప్రస్తావన జరుగుతుండెను. దీనిని వివరిస్తు హజ్రత్ ఖారిజ బిన్ జైద్ (రజి) అమరత్వ ప్రస్తావన కూడ లభిస్తుంది. వారి రజియల్లాహు తఆలా అన్హుకు 13 గాయాలయ్యెను. తుదకు సఫ్వాన్ బిన్ ఉమయ్యహ్ వారి (రజి) ని హత మార్చెను. అనంతరం వారి (రజి) శవాన్ని కూడ అవమానించడం జరిగెను.

మరో కథనం ప్రకారం ఉహద్ రోజున హజ్రత్ అబ్బాస్ బిన్ ఇబాదహ్ (రజి) గట్టిగా ఇట్లనుచుండిరి. ఓ ముస్లింల పక్షములు! అల్లాహ్, అతని ప్రవక్తతో ముడిపడి ఉండండి! తమ ప్రవక్త పటల్ల అవిధేయత వహించిన వల్లనే మీకీ ఇబ్బంది కలిగినది. అల్లాహ్ మీకు సహాయ వాగ్దానం చేస్తుండెను. కాని మీరు సహనం పాటించలేదు. అనంతరం హజ్రత్ అబ్బాస్ బిన్ ఇబాదహ్ (రజి) తమ తల కవచం, తమ శరీర రక్షణ కవచం విప్పి వీటి అవసరం నీకున్నదా? అని హజ్రత్ ఖారిజ బిన్ జైద్ (రజి)ను ప్రశ్నించిరి. అవసరం లేదని ఖారిజ (రజి) బదులిచ్చిరి. ఏ విషయం అనగా అమరత్వం మీరు ఆశిస్తున్నారో, దానిని నేను కూడ ఆశిస్తున్నాను. అనంతరం వారందరు శత్రువులతో పోరాడడం మొదలు పెట్టిరి. హజ్రత్ అబ్బాస్ బిన్ ఇబాదహ్ (రజి) ఇట్లనేవారు. మనం చూస్తుండగా ఒక వేళ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఏదైనా బాధ కలిగినచో అల్లాహ్ తఆలా వద్ద మనకు ఏ సాకు ఉంటుంది. హజ్రత్ ఖారిజ (రజి) ఇట్లనేవారు. మన దేవుని వద్ద మనకు ఎలాంటి సాకు ఉండదు, ఎలాంటి నిదర్శనముండదు. హజ్రత్ అబ్బాస్ బిన్ ఇబాదహ్ (రజి)ను సుఫ్యాన్ బిన్ అబ్దె షంస్ హతమార్చెను. ఖారిజ బిన్ జైద్ (రజి) శరీరంపై బాణాల వలన పది కంటే ఎక్కువ గాయాలైనవి.

ఇంకా హజ్రత్ షమాస్ బిన్ ఉస్మాన్ (రజి) అమరత్వ ప్రస్తావన ఇట్లు గలదు. వారు బదర్ యుద్ధం, ఉహద్ యుద్ధంలో పాల్గొన్నారు. ఉహద్ యుద్ధంలో ఎంతో వీరత్వంతో యుద్ధం చేస్తూ 34 సం॥ల వయసులో అమరులైనారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేను షమాస్ బిన్

ఉస్మాన్‌ను ఢాలు వలె పొందాను. చరిత్రలో హ(జత్ షమాస్ బిన్ ఉస్మాన్ గురించి ఒక సంఘటన భద్రంగా ఉన్నది. దానితో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో గల అభిమానానికి ఒక ఉదాహరణగా నిలిచింది. ఇస్లాం కొరకు గొప్ప ప్రమాణంతో కూడిన త్యాగమును నెలకొల్పిన ఉదాహరణ కూడ లభిస్తుంది. ఉహద్ యుద్ధంలో ఒకవైపు హ(జత్ తల్హ అదారాభిమానాల కథనం గురించి ప్రస్తావన లభిస్తుంది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎలాంటి బాణం తగలకూడదని వారి స.అ.స. పవిత్ర ముఖం ముందట వారు (రజి) తమ చెయ్యిని పెట్టిరి. మరో వైపు హ(జత్ షమాస్ కూడ చాలా పెద్ద పాత్ర పోషించిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందట హ(జత్ షమాస్ నిలబడి ప్రతి దాడిని ఎదుర్కొనిరి.

ఇలాగే హ(జత్ నూమాన్ బిన్ మాలిక్ (రజి) అమరత్వ ప్రస్తావన కూడ లభిస్తుంది. వారు (రజి) కూడ బదర్ యుద్ధంలో మరియు ఉహద్ యుద్ధంలో పాల్గొని, ఉహద్ యుద్ధంలో అమరులైరి. మరొక కథనం ప్రకారం వారిని సఫ్వాన్ బిన్ ఉమయ్యహ్ మరో కథనం మేరకు వారిని అబ్బాన్ బిన్ సయీద్ హత్య చేసెను.

ఒక కుటుంబంలోని నలుగురు సభ్యుల అమరత్వ ప్రస్తావన కూడ లభిస్తుంది. ఆయా అమరులలో సాబిత్ బిన్ వఖ్ష్ (రజి), వారి సోదరుడు రఫాఅ బిన్ వఖ్ష్ (రజి) ఇలాగే వారి ఇద్దరు కుమారులు సల్మా బిన్ సాబిత్ (రజి) అమర్ బిన్ సాబిత్ (రజి) పాల్గొన్నారు. వీరందరు అన్సార్ తెగ బనూ అబ్దుల్ అష్హల్‌కు సంబంధించినవారు. రఫాఅ బిన్ వఖ్ష్ (రజి) వృద్ధులుగా ఉండిరి. వారిని ఖాలిద్ బిన్ వలీద్ హత్య చేసిరి.

అమర్ బిన్ సాబిత్ (రజి) గురించి కథనంలో ఇట్లు ప్రస్తావన గలదు. వారు ఉహద్ రోజున ఫజర్ నమాజ్ తర్వాత విశ్వాసం ప్రకటించిరి. అదే రోజు ముస్లింలతో కలిసి యుద్ధం చేస్తూ అమరులైరి. వారి గురించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అమర్ బిన్ సాబిత్ (రజి) స్వర్గీయుడు.

ఇదే విధంగా అనుచరుల త్యాగాలలో భాగంగా హ(జత్ అబ్దుల్లాహ్ బిన్ జహ్‌ష్ (రజి) ప్రస్తావన కూడ లభిస్తుంది. చరిత్రలో ఇట్లు ప్రస్తావన గలదు. అల్లాహ్ అతని ప్రవక్త స.అ.స. ప్రేమ వారిని మొత్తం ప్రపంచం అవసరం లేకుండా చేసెను. ఏదో ఒక విధంగా తమ ప్రియమైన ప్రాణం దైవ మార్గంలో అంకితం కావాలనే ఏకైక కోరిక మాత్రమే వారికుండెను. కావున వారి ఈ కోరిక పూర్తి అయ్యెను. వారు ఉహద్ యుద్ధంలో అమరులైరి. అమరులు కాక ముందు ఒక రోజు వారు (రజి) ఇట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్! దాడి చేయుటలో గట్టిగా ఉన్న, అతని భయం అధికమై ఉన్న వ్యక్తి రేపు నాతో పోటీ పడవలెను. నీ కొరకు నేను అతనితో పోరాడుదును. అతడు నాతో పోరాడవలెను. అతడు విజయం సాధించి నన్ను హతమార్చవలెను, నా ముక్కు, చెవులు కోసివేయవలెను. అదే పరిస్థితిలో నేను నీ ముందు హాజరవుదును గాక! అప్పుడు నువ్వు నాతో ఇట్లడగవలెను. ఓ అబ్దుల్లాహ్! ఎవరి మార్గంలో నీ ముక్కు, చెవులు కోయబడినవి. నేనిట్లు వేడుకొందును. ఓ అల్లాహ్! నీ మార్గంలో, నీ ప్రవక్త మార్గంలో. హ(జత్ హంజ (రజి)ను మరియు హ(జత్ అబ్దుల్లాహ్ బిన్ జహ్‌ష్ (రజి) ను ఒకే సమాధిలో సమాధి చేయబడెను. హ(జత్ అబ్దుల్లాహ్ బిన్ జహ్‌ష్ (రజి)కు హ(జత్ హంజ (రజి) మామయ్య

అయ్యేవారు. వారి వయసు 40 సం॥ల కంటే కొంచెం ఎక్కువ ఉండెను.

అనంతరం అబైసయీద్ ఖైసమ (రజి) అమరత్వ ప్రస్తావన గలదు. ఖైసమ (రజి) ఉహద్ రోజున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! నేను బదర్ యుద్ధంలో పాల్గొనలేకపోయాను. అల్లాహ్ ప్రమాణముగా! నేను దానిలో పాల్గొనాలని చాలా ఆశించితిని. బదర్‌లో పాల్గొనుటకు నేను చిట్టి వేయగా నా కుమారుని పేరు సాద్ బిన్ ఖైసమ (రజి) పేరు వచ్చెను. అతడు అమరుడయ్యెను. నేను స్వప్నంలో నా కుమారుణ్ని స్వర్గ తోటలలో, నదులలో విహరిస్తు చాలా మంచి స్థితిలో చూశాను. అతడు నాతో ఇట్లనెను. మీరు మా వద్దకు రండి. మనం స్వర్గంలో కలిసి ఉందాం. నేను నా దేవుని వాగ్దానాలను సత్యమైనట్లు పొందాను. కనుక నేను నా కుమారునితో భేటి అగుటను ఆశిస్తున్నాను. అల్లాహ్ తఆలా నాకు అమరత్వం ప్రసాదించుటకు, స్వర్గంలో నా కుమారుని తోడు లభించుటకు మీరు స.అ.స. దుఆ చేయండి. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ చేయగా ఖైసమ (రజి) ఉహద్ యుద్ధంలో అమరులైరి.

ఇంకా అబ్దుల్లాహ్ బిన్ అమర్ (రజి) అమరత్వ ప్రస్తావన గలదు. వారు (రజి) అమరులు కాక ముందు తమ కుమారుడు హజ్రత్ జాబిర్ (రజి)తో ఇట్లనిరి. అందరికంటే మొదలు నేను అమరుడిని అవుతున్నట్లు నేను చూస్తున్నాను. నాపై కొంత అప్పు ఉన్నది. దానిని నువ్వు తీర్చుము. తమ సోదరీమణులతో మంచిగా వ్యవహరించుము. జాబిర్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. మరుసటి రోజు నా తండ్రి అందరికంటే మొదట అమరులైనారు. అవిశ్వాసులు వారి శవాన్ని అవమానపర్చిరి. ఇంకా హజ్రత్ జాబిర్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. ఉహద్‌లో అమరులైన వారిని సమాధి చేయుటకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చినప్పుడు వారిట్లనిరి. ఈ అమరులకు వారి గాయాలతోనే శవ వస్త్రములు కప్పండి. ఎందుకనగా వారి కొరకు నేను సాక్ష్యంగా ఉన్నాను. ఒక ముస్లిం దైవ మార్గంలో గాయపడినప్పుడు అతడు ప్రళయ దినంన రక్తం ప్రవహిస్తున్నట్లు వచ్చును. అతడి రంగు కుంకుమ పువ్వు వలె నుండును. అతడి సువాసన కస్తూరి వలె నుండును. అనగా వీరు ప్రీతిపాత్రులైన ప్రజలు.

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. నా తండ్రిని ఉహద్ రోజున తీసుకొచ్చినప్పుడు నా పుప్పమ్మ ఏడ్వ సాగిరి. కావున నేను రోధించడం మొదలు పెట్టితిని. ప్రజలు నన్ను నిలువరించుటకు ప్రయత్నించిరి. కాని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను నిలువరించ లేదు. అనంతరం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మీరు ఇతని గురించి రోధించినను రోధించకున్నను ఎలాంటి తేడా ఏర్పడదు. అల్లాహ్ ప్రమాణముగా! మీరు ఇతన్ని సమాధి చేయునంత వరకు దేవదూతలు నిరంతరం ఇతనిపై నీడ చేసి ఉండిరి.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ఇట్లనెను. అమరులైన ముస్లింలను మీరు మృతులని అనకండి. వారు అల్లాహ్ తఆలా సజీవ సైనికులు. అల్లాహ్ తఆలా వారికి తప్పకుండా ప్రతిఫలం నొసంగును.

ఉహద్ యుద్ధం తర్వాత మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బలహీనత వలన కూర్చొని నమాజ్ చదివించిరి. వారి అనుసరణలో అనుచరులు కూడ కూర్చొని నమాజ్ చదివిరి.

ఉహద్‌లో అమరులైన వారి సంఖ్య గురించి అధిక ఉలమాల వ్యాఖ్యానం మేరకు ఆ రోజు అమరులైన వారి సంఖ్య 70 ఉండెను. మరి కొన్ని విభిన్న కథనాలలో ఈ సంఖ్య 80, 96, 49 మరియు 108 అని కూడ ప్రస్తావించబడెను.

ఉహద్ అమరుల అంత్యక్రియ నమాజ్ గురించి ఇట్లు ప్రస్తావన గలదు. ఉహద్ అమరుల అంత్యక్రియ ప్రార్థన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సందర్భంన చదివించలేదు. హజ్రత్ ఇమామ్ షాఫయీ ఇట్లు ప్రస్తావించారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధం రోజున అమరుల అంత్యక్రియ ప్రార్థన చదివించలేదని అనేక వరుస, గట్టి కథనాలతో తెలుస్తుంది. అమరుల అంత్యక్రియ ప్రార్థన చదివించారని, హజ్రత్ హంజ (రజి) కొరకు 70 తక్బీర్లు పలికిరని వస్తున్న కథనాలు సరియైనవి కావు. ఈ కథనం గురించి చర్చించుకున్నచో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 8 సంవత్సరాల తర్వాత ఆయా అమరుల అంత్యక్రియ ప్రార్థన చదివించారు. ఆ కథనంలో ఈ సంఘటన 8 సంవత్సరాల తర్వాత జరిగినదని వ్రాసి ఉంది.

ఖుత్బా జుమా చివర్లో హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. ప్రపంచ ప్రస్తుత పరిస్థితుల గురించి కొన్ని విషయాలు చెప్పదలచితిని. ప్రస్తుతం యుద్ధ గుండం విస్తరిస్తూనే ఉంది. మానవత్వంను వినాశనం నుండి రక్షించుటకు ఇప్పుడు దుఆల చాలా అవసరమున్నది. అహ్మదీయులే సరియైన రీతిలో దుఆ చేసినచో ఇందుకు ఏమైనా చేయగలం. ఇజ్రాయీలీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుంది. ప్రతి విషయంలో ఏదైనా ఒక సాకును వెతుకుతు మేము ఈ కారణం వలన ఇలా చేశామని అంటుంటారు. వివేకంతో కూడిన ఏదేని విషయంను ఒప్పుకొనుటకు సిద్ధంగా లేరు. ప్రపంచంలోని ఇతర ప్రభుత్వాలు శక్తివంతులైనను వారు ఇలాగే ఆశిస్తున్నారో లేదా భయపడుతున్నారో ఏమో, యుద్ధంను ముగించాలని, దౌర్జన్యంను నిలిపివేయాలని తమ వంతుగా వ్యాఖ్యానిస్తారు. అనంతరం ఇజ్రాయీలీ ప్రధాన మంత్రి లేదా వారి ప్రభత్వం మాట్లాడినప్పుడు వారికి సహకరిస్తారు. అల్లాహ్ తఆలా ముస్లింలను కూడ కరుణించుగాక! వారిని కూడ అల్లాహ్ తఆలా వైపు మొకరిల్లుటట్లు చేయుగాక! ఇదే ఏకైక మార్గం. అల్లాహ్ ఆశ్రయం పొందితేనే వీరు తమ ఇహ పరలోకంను చక్కదిద్దుకోగలరు. అల్లాహ్ తఆలా వారిని కరుణించుగాక! దుఆలు చేయుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించు గాక! మనలను కూడ కరుణించుగాక!

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*